TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితి" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.



ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 42 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . సోమవారం 29 డిసెంబర్ 2025 వెల 4:00

## కాంగ్రెస్ పాలనలో పాలమూరు ఎండిపోయింది.

నీ టి

### - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.

- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే - రైతు బంధు పోయి 'రాబందు పాలన' వచ్చింది



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 28 (నిజాయితి) : :** కేసీఆర్ పాలనలో పాలమూరు జిల్లా సస్యశ్యామలంగా మారిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో 10 శాతం పనులు కూడా పూర్తి చేయలేకపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. తట్టెడు మట్టికూడా తీయకుండా నికృష్టమైన మాటలు మాట్లాడుతున్నారు. ప్రాజెక్టులను పండబెట్టి పాలమూరును ఎండబెట్టారు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.

పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు పండబెట్టింది కాంగ్రెస్‌నే

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు 90 శాతం పూర్తయ్యిందని గుర్తుచేసిన కేటీఆర్, అప్పట్లో పిలిచిన టెండర్లను రద్దు చేసి ప్రాజెక్టును పండబెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆరోపించారు.

వివరాలు 2లో


## ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు






**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 28 (నిజాయితి) :** ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పట్టణంలో అభివృద్ధి పరుగులు పెడుతున్నది ఈరోజు నాగర్‌కర్నూల్ పట్టణం పరిధిలో 4వ వార్డు నెల్లికొండ గ్రామంలో 50 లక్షలతో మంజూరు అయిన నూతన సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థల పనులకు భూమి పూజ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డితో పాటు సంభందిత అధికారులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## హైదరాబాద్ నగరంలో భారీ అగ్నిప్రమాదం



**హైదరాబాద్, డిసెంబర్ 28 (నిజాయితి) :** నగరంలోని సోమాజిగూడలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. సోమాజీగూడ లోని ఆల్పైన్ హైట్స్ అపార్ట్‌మెంట్‌లో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అపార్ట్‌మెంట్‌లోని 5వ ఫ్లోర్‌లో మంటలు చెలరేగాయి.

నగరంలోని సోమాజిగూడలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. సోమాజీగూడలోని ఆల్పైన్ హైట్స్ అపార్ట్‌మెంట్‌లో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అపార్ట్‌మెంట్‌లోని 5వ ఫ్లోర్‌లో మంటలు చెలరేగాయి. దట్టమైన పొగ కమ్మేయడంతో పాటు.. భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. మంటలను అదుపు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ సంవత్సర ఆవిర్భావ దినోత్సవం

**అచ్చంపేట, డిసెంబం 27 (నిజాయితి) :**దేశం అంటే మట్టి కాదోయ్.. దేశం అంటే మనుషులోయ్, అన్న మాటను నిజం చేస్తూ, సామాన్యుడిని సైతం పాలకుడిగా చేసిన చరిత్ర మన కాంగ్రెస్ పార్టీది. జై కాంగ్రెస్

జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఈ రోజు..తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, తమిళనాడు రాష్ట్ర ఎఐసిసి పరిశీలకులు, జిల్లా డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ మరియు..రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు..లింగాల పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకని జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు..

ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు మాట్లాడుతూ..

ఈరోజు మన కాంగ్రెస్ పార్టీ పుట్టినరోజు. 1885లో పుట్టిన ఈ పార్టీ కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదు, ఇది దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఒక ఉద్యమం. గాంధీ గారు, నెహ్రూ గారు, సర్దార్ పటేల్ వంటి ఎందరో మహానుభావుల త్యాగాల పునాదులపై ఈ పార్టీ నిలబడింది..

దేశంలో ఐఐటీలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, బ్యాంకుల జాతీయీకరణ నుండి సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) మరియు ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఏ) వరకు అన్నీ కాంగ్రెస్ చలవే. పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలన్నా, దళితులు, గిరిజనుల హక్కుల కోసం పోరాడాలన్నా అది కాంగ్రెస్‌తోనే సాధ్యం..

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మరియు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం,అన్నదాతను ఆదుకోవడమే మన లక్ష్యం.రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియను కొనసాగిస్తున్నాం,పేద మధ్యతరగతి ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించి వెలుగులు నింపుతున్నాం,సొంత ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నీడ కల్పిస్తున్నాం, ఇన్ని పథకాలు అమలు చేసిన కాంగ్రెస్ పార్టీకి మనం ఎంతో రుణ పడి ఉన్నాం అని మాట్లాడడం జరిగింది..

ఈ కార్యక్రమంలో పాల్గొన్న..

లింగాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ బుడ్డయ్య,మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెంచేటి శివ, అచ్చంపేట మార్కెట్ డైరెక్టర్ ముక్తార్, ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులు రాజు, పట్టణ వార్డు నెంబర్లు సత్రం రాజు, వెంకటేష్ నాయక్, మరియు రాజల్ యాదవ్, కురువ శ్రీశైలం, పూజారి భాస్కర్, రవి,కావేటి తరుణ్, రాజేష్,బిట్టు, నందిని,నాగయ్య తదితర నాయకులు పాల్గొన్నారు..



## అన్ని అంశాలపై సంసిద్ధంగా ఉండండి: రేవంత్

**హైదరాబాద్, డిసెంబర్ 28 (నిజాయితి) :** అన్ని అంశాలపై సంసిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం తెలంగాణలో శాసనసభ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అంశాలపై ఆదివారం తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు నీటి పారుదల శాఖకు చెందిన అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. నదీ జలాలు, ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై వారు విస్తృతంగా చర్చించారు. నదీ జలాల్లో వాటా, ఏపీతో వివాదాలు, బీఆర్ఎస్ హయాంలో అనుసరించిన విధానాలు, తీసుకున్న నిర్ణయాలు, తదితర అంశాలపై సీఎం ఆరా తీశారు.

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించారు. సమావేశాల్లో ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉన్న తరుణంలో అందుకు సంబంధించిన




అన్ని అంశాలపై దృష్టి సారించారు. ప్రాజెక్టు ప్రతిపాదించినప్పటి నుంచి పరిణామాలు, బీఆర్ఎస్ హయాంలో నిర్ణయాలు, పురోగతి, గత రెండేళ్లుగా పనులు ఇలా అన్ని వివరాలు తీసుకున్నారు. సాగునీటి ప్రాజెక్టులపై గురువారం ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇవ్వనున్న ప్రజెంటేషన్‌కు సంబంధించి కూడా చర్చ జరిగినట్లు తెలిసింది.

## సిఐ వేధింపులు...

## పోలీస్ స్టేషన్‌లో చేయి కోసుకున్న మహిళ

**అమరావతి, డిసెంబర్ 28 (నిజాయితి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడులో సిఐ వేధిస్తున్నాడని ఆరోపిస్తూ మహిళ ఆత్మహత్యయత్నం చేసుకుంది. పల్నాడుకు చెందిన ధాన్యం వ్యాపారి భార్య కోడూరి జ్యోతిని బెదిరించి పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి సెల్లో వేసే ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తరచూ సిఐ వేధిస్తున్నాడని సదరు మహిళ కత్తితో పోలీస్ స్టేషన్ లోనే చేయి కోసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. బలవంతంగా పోలీస్ స్టేషన్ కు ఎందుకు తీసుకువస్తున్నారని ప్రాణం కన్నా పరువు ముఖ్యం అని కత్తితో మహిళ చెయ్యి కోసుకుంది.



గాయపడిన మహిళను పోలీసులు ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. తమపై ఏ కేసు లేకుండా పోలీస్ స్టేషన్ కు ఎందుకు తీసుకువస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. మహిళలను రాత్రి 7:30 గంటల తరువాత పోలీస్ స్టేషన్ కు తీసుకురాకూడదని సీఐకి తెలియదా? అని ప్రశ్నించింది.

సోమవారం, డిసెంబర్ 29, 2025

TGTEL/25/A3750 ... నిజమే ... నిజాయితి https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన

## నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

కల్వకుర్తి, డిసెంబర్ 28 (నిజాయితి) : కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 141 వ సంవత్సరం సందర్భంగా ఈరోజు జిల్లా కేంద్రంలో పాత కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న పార్టీ కార్యాలయంలో స్థలం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన మన ప్రియతమ నేత ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ

దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని



తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్స్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి జైజైలు పలికారు.

# కాంగ్రెస్ పాలనలో పాలమూరు ఎండిపోయింది

మొదటి పేజీ తరువాయి

నీటి కేటాయింపుల విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీ పడుతున్నారని మండిపడ్డారు.

పాలమూరు ప్రాజెక్టును కాపాడుకోవడం, రైతుల హక్కులను పరిరక్షించడానికే కేసీఆర్ మరోసారి పోరాటానికి సిద్ధమయ్యారని వెల్లడించారు. త్వరలో కేసీఆర్ పాలమూరుకు రానున్నారని, ఈ ఉద్యమానికి పాలమూరు బిడ్డలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

రేవంత్ రెడ్డికి కమిషన్లపై ఉన్న ప్రేమ రైతులపై లేదని కేటీఆర్ విమర్శించారు. రైతు బంధు పాలన పోయి ఇప్పుడు రాబందు పాలన వచ్చిందని ఎద్దేవా చేశారు. యూరియా బస్తాల కోసం రైతులు చలిలో క్యూలైన్లలో నిలబడాల్సి వస్తుండటమే ఇందుకు నిదర్శనమన్నారు.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులు ఎంత యూరియా కావాలంటే అంత అందించామని గుర్తుచేస్తూ, రేవంత్‌కు రైతుల పట్ల ప్రేమ లేదని వ్యాఖ్యానించారు.

### యూరియా బస్తాలు అందుబాటులో ఉంచగలరా?

రూ.4,000 పెన్షన్ ఇస్తానని శపథం చేయగలరా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు.

అడ్డగోలు హామీలు %-% మోసపోయిన ప్రజలు

ఎన్నికల్లో అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, ఇప్పుడు ప్రజలను మోసం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్ కంటే ఎక్కువ ఇస్తామని ఆశ చూపి, అమలు అడిగితే అసభ్యంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మహాలక్ష్మి పథకం గురించి ప్రశ్నిస్తే బూతులు మాట్లాడుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

రెండేళ్ల పాలనలోనే రేవంత్ రెడ్డి నిజస్వరూపం ప్రజలకు అర్థమైందని చెప్పారు.

### నేను ఆంధ్రాలో చదివితే నీకు నొప్పేంటి?" – కేటీఆర్.

తనపై సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన కేటీఆర్, నేను ఆంధ్రాలో చదివితే నీకు నొప్పేంటి? నీ అల్లుడిది ఆంధ్రాలోని భీమవరం కాదా? అని ప్రశ్నించారు.

తన తండ్రి కేసీఆర్ క్రమశిక్షణతో చదువుకు ప్రాధాన్యత ఇచ్చి పెంచారని, తాను ఎంఎస్ బయోటెక్నాలజీ, ఎంబీఏ పూర్తి చేశానని తెలిపారు. మన ఇంట్లో మనం పని చేసుకుంటే తప్పేంటి? అంటూ నిలదీశారు.

సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వంగబెట్టి గుద్దితేనే సోయొచ్చిందని విమర్శించారు. జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికలు సెమీ ఫైనల్ అని, అసెంబ్లీ ఎన్నికలే ఫైనల్ అని అన్నారు. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే బీఆర్ఎస్ లక్ష్యమని స్పష్టం చేస్తూ, అభ్యర్థి ఎవరైనా కారు గుర్తుపై ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

గెలిచిన సర్పంచులు భయపడొద్దని, రాజ్యాంగమే మీకు రక్షణ అని ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ ఉన్నచోట ప్రోగ్రెస్ ఉండదని మరోసారి పునరుద్ఘాటించారు.

# భారత దేశ ప్రజల కోసం ఒక శక్తిగా కాంగ్రెస్: సీఎం రేవంత్



హైదరాబాద్, డిసెంబర్ 28 (నిజాయితి) : కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎసీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా ఓ ఆసక్తికర ట్వీట్ చేసారు. భారత దేశ ప్రజల కోసం ఒక శక్తిగా 140 సంవత్సరాల క్రితం ఇదే రోజున కాంగ్రెస్ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించడం నుంచి రాజ్యాంగ నిర్మాణం వరకు, ప్రజాస్వామ్య సంస్థలను ఏర్పాటు చేయడం నుంచి విభిన్న దేశాన్ని ఏకం చేయడం వరకు ఆధునిక భారతదేశంలోని ప్రతి కీలక అధ్యాయాన్ని జాతీయ కాంగ్రెస్ తీర్చిదిద్దిందని కొనియాడారు.

జాతీయ కాంగ్రెస్ చరిత్ర అనేది భారత ప్రజాస్వామ్య ప్రస్థానానికి ప్రతిరూపమని సీఎం రేవంత్ అన్నారు. సోనియా గాంధీ నాయకత్వాన్ని స్మరించుకుంటే సేవ, నిబద్ధత, నీతి, విలువలు కనిపిస్తాయని పేర్కొన్నారు. ఆమె నాయకత్వంలోనే తెలంగాణలోని ఒక మారుమూల గ్రామం నుంచి రాజకీయ జీవితం ప్రారంభించిన పీవీ నరసింహారావు దేశ ప్రధానమంత్రిగా ఎదిగారని అన్నారు. అలాగే డాక్టర్ మన్మోహన్ సింగ్ వంటి గొప్ప ఆర్థికవేత్తకు ప్రధానమంత్రి పదవి దక్కేలా సోనియా గాంధీ చేసిన నిర్ణయాన్ని కూడా సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా కొనియాడారు.

# పాపగల్ ఉప సర్పంచ్‌ను సన్మానించిన కేటీఆర్



నాగర్‌కర్నూల్ డిసెంబర్ 28 (నిజాయితి) : నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండలం పాపగల్ గ్రామ ఉప సర్పంచ్ మహమ్మద్ జలీల్ ను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్%శ్రీ% కల్వకుంట్ల తారక రామారావు, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి , మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, ఘనంగా సన్మానించారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ సర్పంచ్ , ఉప సర్పంచ్ ల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాప పాపగల్ గ్రామాన్ని తన కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. సన్మానం చేసిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మర్రి, శ్రీనివాస్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నేరళ్ళపల్లి సర్పంచ్‌ను సన్మానించిన కేటీఆర్

## మర్రి స్వగ్రామంలో మరింత అభివృద్ధికి సహకరిస్తాం – కేటీఆర్



నాగర్‌కర్నూల్ డిసెంబర్ 28 (నిజాయితి) : నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం నేరళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మీసాల పుష్పా సంజీవ్‌ను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఘనంగా సన్మానించారు. నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి స్వగ్రమమైన నేరళ్లపల్లిలో అత్యంత మెజారిటీతో గెలిచిన సర్పంచ్ మీసాల పుష్పా సంజీవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. మాజీ శాసన సభ్యులు మర్రి స్వగ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సన్మానం చేసిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పెద్ద ఎత్తున హాహాకారాలు చేశారు.

# గాలి పటమా.. గాల్లో పసి బిడ్డ ప్రాణాలు.!

## – ఆమ్మో పులి మాదిరి భయపెట్టబోయి విషాదంలోకి.

## చిల్వేర్ గ్రామంలో ఘటన



మహబూబ్ నగర్, డిసెంబర్ 28 (నిజాయితి) : పతంగి (గాలిపటం) కొనివ్వలేదని అమ్మొ పులి మాదిరి తల్లిదండ్రులను భయపెట్టాలనుకున్న ఓ బాలుడు మృత్యుఒడిలోకి చేరిన హృదయవిదారక ఘటన మిడ్జిల్ మండలం చిల్వేర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది.

గ్రామస్తుల కథనం ప్రకారం%ొ %చిల్వేర్ గ్రామానికి చెందిన జక్క రాజు కుమారుడు జక్క సిద్ధార్థ (9) గాలిపటం కొనివ్వాలని తల్లిదండ్రులతో మారాం చేశాడు. వారు అంగీకరించకపోవడంతో తల్లిదండ్రులను భయపెట్టాలనే ఉద్దేశంతో ఇంటి స్లాబ్‌కు వేలాడుతున్న చీరను చుట్టుకున్నాడు. అయితే అది ప్రమాదకరంగా మారి, ఒక్కసారిగా గొంతుకు బిగుసుకోవడంతో బాలుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.

బాలుడు అలా చేయడం సరదాగా చేస్తాడని భావించిన తల్లిదండ్రులు, ప్రమాదం జరిగిన వెంటనే అతన్ని కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

ఉన్న ఒక్కగానొక్క కుమారుడిని క్షణాల్లో కోల్పోవడంతో తల్లిదండ్రులు తట్టుకోలేని వేదనలో మునిగిపోయారు. అప్పటివరకు ఆడుకుంటూ తిరిగిన బాలుడు ఇక లేడన్న వాస్తవాన్ని జీర్ణించుకోలేక కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరు అయ్యారు. ఈ ఘటనతో చిల్వేర్ గ్రామం మొత్తం విషాదంలో మునిగిపోయింది

TGTEL/25/A3750 ... నిజమే ... https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

## నేటి నుంచే జిల్లాస్థాయి సైన్స్‌ఫెయిర్

### ఆదివారమే ప్రదర్శనల రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టారు.




**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 28 (నిజాయితీ) :** విద్యార్థులో దాగివున్న సృజనాత్మకత, పరిశోధనాసక్తిని వెలికితీసే లక్ష్యంతో సైన్స్ ఫెయిర్ నిర్వహణకు జిల్లా విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తిచేసింది.

విద్యాశాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో సోమవారం నుంచి రేడ్రోజులపాటు నిర్వహించే సైన్స్ ఫెయిర్‌కు సర్వం సిద్ధమైంది.

జిల్లా విద్యాశాఖ ఆ మేరకు ఏర్పాట్లు పూర్తిచేసింది. కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించనున్నా రు.

ఈ మేరకు గత వారం రోజులుగా డీఈవో రమేష్ కుమార్ తో పాటు, కమిటీల సభ్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇక్కడే సైన్స్ ఫెయిర్, ఇన్‌స్పైర్ మేళా నిర్వహించనున్నారు. ఇందులో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన సైన్స్‌ఫెయిర్‌తో పాటు, 2023-24 విద్యాసంవత్సరపు ఇన్‌స్పైర్ ప్రదర్శలను ప్రదర్శించనున్నారు. ఈ వేడుకలను విజయవంతం చేసేందుకు 19 కమిటీలను వేసి, ఒక్కో అంశానికి ఒక్కో కమిటీకి బాధ్యతలు అప్పజెప్పారు.

విద్యార్థుల రూపొందించిన ప్రదర్శనలను తిలకించేందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యేలు డాక్టర్ రాజేష్ రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యాశాఖ అధికారుల ఆహ్వానం మేరకు హాజరుకానున్నారు.

**సైన్స్ ఫెయిర్‌కు 400.. ఇన్‌స్పైర్‌కు 93 ప్రదర్శలు..**

సైన్స్‌ఫెయిర్‌కు జూనియర్, సీనియర్ విభాగాల వారీగా మొత్తం 400 ప్రదర్శనలు రానున్నాయని అధికారులు తెలిపారు.

అందుకు ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి కనీసం 5 ప్రాజెక్టులను తీసుకువచ్చేలా విద్యాశాఖ అధికారులు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు సూచించారు.

జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన మొత్తం 14 ప్రదర్శలను (జూనియర్ 7, సీనియర్ 7) రాష్ట్రస్థాయికి.., అక్కడ ప్రతిభ చూపిన ప్రదర్శనలను జాతీయ స్థాయికి ఎంపిక చేయనున్నారు.

గతలో ఇన్ స్పైర్ లో అత్యత్తమ ప్రదర్శనలో నాగర్ కర్నూల్ జిల్లా నుంచి 93 ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. వీటిని సైతం ఇక్కడే ప్రదర్శించనున్నారు. వీటిలో ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేసేందుకు రాష్ట్ర అధికారులు రానున్నారు. అత్యుత్తమ ప్రదర్శనగా 10-12 ప్రాజెక్టులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి ఇన్స్‌పైర్ మేళాకు పంపనున్నారు. అక్కడ ప్రతిభ కనబర్చిన ప్రదర్శలను జాతీయ స్థాయికి పంపించనున్నారు. రేపటి నుండి ప్రారంభమయ్యే సైన్స్ ఫెయిర్ కు ఆదివారం మధ్యాహ్నం నుంచే నమోదు ప్రక్రియను అధికారులు చేపట్టారు.

## టెట్ పరీక్ష కు ఆన్‌డ్యూటీ సౌకర్యం కల్పించాలి

### జిల్లా పిఆర్‌టియు తెలంగాణ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి ఎస్ సాయి రెడ్డి



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 28 (నిజాయితీ) :**

జనవరి మూడో తేదీ నుంచి ప్రభుత్వం నిర్వహిస్తున్న టెట్ పరీక్షకు ప్రభుత్వం ఆన్ డ్యూటీ సౌకర్యాన్ని కల్పించాలని జిల్లా పిఆర్టియు తెలంగాణ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి ఎస్ సాయి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సొంత జిల్లా కేంద్రాలలో కాకుండా రాష్ట్ర రాజధానిలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం, అట్టి కేంద్రాలు కూడా రవాణా సదుపాయాలు లేని సుదూర కళాశాలలో పరీక్షలు నిర్వహించడం, ఎంతవరకు సమంజసం అని, అదేవిధంగా సుమారుగా 70వేల మంది ఉపాధ్యాయులు పేపర్ వన్, పేపర్ టు పరీక్షలు రాస్తున్నారు. మీరు వయోభారంతో సుదూర ప్రయాణం చేయడం మరియు చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారు. పదవీ విరమణకు దగ్గర్లో ఉన్నవారికి ఆన్లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించడం సమంజసం కాదని, వీరికి మ్యానువల్ పద్ధతిలో పరీక్షలు నిర్వహించాలని సంఘ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. కంప్యూటర్ పై పరిజ్ఞానం లేని ఉపాధ్యాయులు ఆన్లైన్లో పరీక్షలు రాయడం ఎంతవరకు సమంజసం అని, అదేవిధంగా క్వాలిఫైయింగ్ మార్కులు అందరి ఉపాధ్యాయులకు సమానంగా ఉండాలని , కొన్ని సామాజిక వర్గాలకు క్వాలిఫై విధానం ఎక్కువ, మరి కొందరికి తక్కువ నిర్ణయించడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా టెట్టు పరీక్షా కేంద్రాన్ని 33 జిల్లాలలో ఏర్పాటు చేయాలని కోరారు.

## నాగర్‌కర్నూల్‌లో ఘనంగా ముగిసిన ఆల్ ఇండియా లేవల్ టి 20

## విజేతలకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే







### అల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్‌కి ముఖ్య అతిథిగా హాజరైన స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేన రెడ్డి



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 28 (నిజాయితీ) :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో గత వారం రోజులుగా జరుగుతున్న అల్ ఇండియా లెవెల్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా ఈరోజు జరిగిన డోలీ సిసి వర్సెస్ ఎంఆర్‌సిసి చెన్నై మధ్య జరిగిన మ్యాచ్‌లో విజయం సాధించిన డోలీ సిసి టీంకు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి 5,55,555/- రూపాయల నగదు బహుమతిని అందజేశారు.

రన్నర్ కప్ సాధించిన ఎంఆర్‌సిసి చెన్నై టీంకు కీ.శే. పుట్టపాగ మహేంద్రనాథ్ గారి మనవడు , మనవరాలు రాఘవ, డా.లక్ష్మి 3,33,333/- రూపాయల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువత క్రీడల వైపు మరింతగా ఆకర్షితులవ్వాలని, క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు.

అతిత్వరలో నాగర్‌కర్నూల్ లో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేస్తామని తెలిపారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం తరపున, తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. నాగర్‌కర్నూల్ పట్టణాన్ని క్రీడలకు కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, మాజీ కౌన్సిలర్స్, నాయకులు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.




**ముఖ్య అతిథిగా హాజరైన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్**

ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్‌లో ఇంతటి మ్యాచ్‌ను విజవంతంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలోని క్రీడాకాభిమానుల తరపున ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కోరిక మేరకు నాగర్‌కర్నూల్ పట్టణంలో ఇండోర్ మినీ స్టేడియంను ఏర్పాటు చేయడానికి అవసరమైన అన్ని సహకారాలు అందజేస్తానన్నారు. దానికి కావాల్సిన 10 ఎకరాల స్థలాన్ని అథారిటీకి అప్పగించిన తక్షణమే స్టేడియం నిర్మాణం కోసం చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారు.

ఈ నెల 21 నుండి 28 వరకు నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో దిగ్విజయంగా సాగిన ఇండియా లేవల్ ఓపన్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రత్యక్షంగా ఆస్వాదిస్తూ సహకరించిన క్రీడాబిమానులకు, యువకులకు, ప్రాంత ప్రజలకు, ముఖ్యంగా ఈ క్రీడలకు అన్ని విదాలుగా సహకరించిన వివిధ డిపార్టుమెంటులకు చెందిన అధికారులకు, ప్రజా ప్రతినిధులందరికీ నిర్వాకుల బృందం వారు ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేశాఈరు.